## కార్మిక సంఘాల సమ్మె పిలుపు-దేశ భవితకు మలుపు

# “సెప్టెంబరు 2” దేశవ్యాపిత సమ్మెకు మద్దతు

**- సిపియం**

సోదర ప్రజలారా!

దేశవ్యాప్త కార్మిక సంఘాలు, వివిధ ఉద్యోగసంఘాలు, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల, ఇన్సురెన్సు, బ్యాంకు, డిఫెన్స్, బిఎస్ఎన్ఎల్, తదితర రంగాల ఫెడరేషన్లు క్రింది కోర్కెలతో సెప్టెంబర్2 సమ్మెకు పిలుపునిచ్చాయి.

- కనీస వేతనం రూ15,000 ప్రకటించి, అమలు చేయించాలి,
- కార్మికులకు నష్టదాయికమైన కార్మిక చట్టసవరణను రద్దు చేయాలి,
- ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణను ఆపాలి,
- కాంట్రాక్టు & ఔట్ సోర్సింగ్ తదితర తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి, రెగ్యులర్ ఉద్యోగులతో  సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించాలి,
- పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి,
- ఐఎల్ఓ తీర్మానం ప్రకారం కార్మికులకు సంఘం పెట్టుకునే ఉమ్మడి బేరసారాలు చేసే హక్కు ఉండాలి,
- వివిధ ప్రభుత్వ పధకాలలోని (స్కీం వర్కర్స్) కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు చెల్లించాలి,
- అందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి,
- అసంఘటిత రంగ కార్మికులందరికి సాంఘీక సంక్షేమ పథకాలకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలి.

**వాగ్దానాలను విస్మరించిన మోడీ.**

మంచి రోజులు తెస్తామని ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి ఈ సంవత్సర కాలంలో ప్రజావ్యతిరేక విధానాలు అమలు జరిపింది.కాంగ్రెస్ విధానాలకు, బిజెపి విధానాలకు ఆర్ధిక విషయాల్లో ఏమీ తేడాలేదని రుజువు చేసింది.

- సంపద పన్నును పూర్తిగా ఎత్తివేయడం,
- కార్పొరేట్ పన్నును తగ్గించడం - ప్రజలపై భారం పడే పరోక్ష పన్నులు పెంచడం.
- అన్ని రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు గేట్లు తెరవడం,
- కార్మిక చట్టాల్లో తీవ్రమైన మార్పులు - వెట్టిచాకిరిని చట్టబద్ధం చేయటం,
- పెట్టుబడిదారులకు భారీ రాయతీలు కొనసాగింపు.
- అణచివేతకు గురవుతున్న దళిత, గిరిజన, మైనార్టీ, మహిళ తదితర వర్గాల సంక్షేమానికి నిధులలో కోతలు కోయడం.
- ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి కాంట్రాక్టర్లకు తోడ్పడేలా మార్పులు.
- రైతుల నుండి బలవంతంగా భూముల్ని లాక్కోవడానికి భూసేకరణ చట్టంలో తీవ్రమైన మార్పులు - 3 సార్లు ఆర్డినెన్స్ జారీ.
- శ్రమయేవ జయతే అంటూనే శ్రామికుల హక్కులను అణచివేయడం.
- ‘మేకిన్ ఇండియా’ అంటూ విదేశీ సంస్థలకు తలుపులు బార్లా తెరవడం.
- స్వచ్ఛ భారత్ పేరుతో పైసా ఖర్చు లేకుండా ప్రజల దృష్టిని బిజెపి మళ్లించడం.
- ప్రజల మధ్య చీలికలు తెచ్చేందుకు మతం పేరుతో రెచ్చగొట్టడం.

**మారని బాబు**

అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు తన కార్మిక వ్యతిరేక వైఖరిని ఏ మాత్రం మార్చుకోలేదని  నిరూపించుకున్నారు.

- పారిశ్రామిక వివాదాల చట్టం, ఫ్యాక్టరీల చట్టం, కాంట్రాక్టు కార్మికుల చట్టం, సంక్షేమ నిధి మొదలగు చట్టాలను ఎటువంటి చర్చా లేకుండా యజమానులకు అనుకూలంగా సవరించాడు.
- “తమ రాష్ట్రంలో కార్మిక సంఘాలన్నింటినీ అణచివేశామని, ఎలాంటి ఆందోళన లేకుండా తాము చూస్తామని” ముఖ్యమంత్రి దేశ, విదేశీ పెట్టుబడిదారులకు హామీ.
- “కార్మికులకు ఏదైనా సమస్య ఉంటే తనతో చెప్పుకోవాలని”, అలా కాకుండా ఆందోళనలు చేస్తే ఉక్కుపాదంతో అణచివేస్తానని ప్రకటించడం. చెప్పుకొన్న నేడు పరిష్కారం లేదు.
- అంగన్‌వాడీ, ఐకెపి, ఆర్‌టిసి, మున్సిపల్ సమ్మెలపై పోలీసు దమనకాండ.
- కరపత్రాలు పంచితే నాన్‌బెయిలబుల్ కేసులు దిష్టిబొమ్మలు కాలిస్తే జైలు.ఇవి మారిన బాబుగారి ఆచరణ!

**సమ్మెను జయప్రదం చేయండి**

అందుకే కార్మిక వర్గాన్ని మరింతగా సంఘటిత పరిచి సమైక్య ఉద్యమాలను సాగించడం, కార్మిక వర్గ హక్కులు పరిరక్షించుకోవడం సెప్టెంబర్ 2 సార్వత్రిక సమ్మెను సంపూర్ణంగా విజయవంతం చేయడం కార్మికవర్గం ముందున్న ప్రధాన కర్తవ్యం. ఈ సమ్మెను సంపూర్ణంగా విజయవంతం చేయడం ద్వారా ఈ ప్రభుత్వం విసిరిన సవాలుకు తగిన జవాబు చెప్పేందుకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని సిపిఐ(ఎం) విజ్ఞప్తి చేస్తున్నది. కార్మికవర్గం చేపట్టే కార్యక్రమాలన్నింటికీ సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెల్పుతున్నది.

అభివందనములతో...

తేది : 22.07.2015

విజయవాడ

**భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు)**

**ఆంధ్రప్రదేశ్ కమిటీ**